# మనసు నిండితే . . .




కవిశిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# మనసు నిండితే...

కవిశిరోమణి

ఆచార్య రావికంటి వసునందన్

**Manasu Nindithe**
by
*Kavishiromani*
**Prof. Ravikanti Vasunandan**

First Edition: **2006**

© **Writer**

*Copies:* **1000**

*Price:* **Rs. 70/-**

*For Copies:*

1. **All Branches of Visalandhra**
2. **Praja Shakthi Book House**
   Hyderabad & its all Branches
3. **Navodaya Book House**
   Opp.Lane to Arya Samaj Mandir, Koti, Hyderabad
4. **Book Links,** Near YMCA, Narayanaguda, Hyderabad.
5. **Disha Book Centre,** Chikkadpally, Hyderabad.
6. **Prof. Ravikanti Vasunandan**
   Dr. B.R. Ambedkar Open University, Road No.46,
   Jubilee Hills, Hyderabad - 500 033.
   Cell: 9849852182

*Printed at:*

**Vipla Computer Services**
*(Designers & Multicolour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044.
Ph. 27676910, 55348445

# బాపూ!

అప్పుడెప్పుడో ఒకప్పుడు
ఎక్కడ పడితే అక్కడ ఉన్న బాపూ!
ఇప్పుడు నువ్వెక్కడ?
అప్పుడు
ఇంకా నేను పుట్టనప్పుడు
జరిగిన సంఘటనలు తలుచుకుంటే
నీ కథలు వింటే
నిలువెల్లా పులకరింతలు
జాతి మత వర్ణ వర్గ విభేదం విడిచిపెట్టి
నీ అడుగుజాడలు పట్టి
తడబాటు లేక మునుముందుకు దూకిందట
అశేష భారత జనగంగ!
సమూలంగా ముంచి తేల్చిందట-కడిగి వేసిందట
కర్కశ కిరాట ప్రభుత్వ కల్మాష పంకాన్ని
స్వాతంత్ర్య శ్వేత కిరీట కాంతులతో
ఏమైపోయాయి?
ఉప్పు సత్యాగ్రహంలో పిడికిలెత్తిన
అరుణోదయ కాంతి కిరణాలు?
మడమ తిప్పని జగమొండి అడుగుల
జడివానలు?
నిత్య జాతీయభావనా శిశూదయాలు?
తాతా!
దగ్గులు నేర్పిస్తున్నాము నీకు

నిబద్ధతలేని నినాదాలతో
నానావిధాల వేషభాషలతో
చిత్తశుద్ధిలేని చిందులాటలతో
ఎక్కడ సహనం ఉండదో, శాంతం ఉండదో
అహింస ఉండదో, ఆత్మనిష్ఠ ఉండదో
అక్కడ ఎలా ఉంటావు నువ్వు?
మనస్సు పూలమాలలు వెయ్యని చిత్రపటాల్లో
కర్తవ్యగంధం పూయని వట్టి విగ్రహాల్లో
ప్రేమ పరిమళ ధూపం చిమ్మని ధ్యానమందిరాల్లో
ఏం లాభం?
నీ కోసం వెతికి వెతికీ,
ఏమని చెప్పను బాపూ!
ఈనాడు మాగోడు
ఆదర్శం కోసం ఆనాడు
నువ్వు కొల్లాయి కడితే
అంత మాత్రమైనా అసలు లేని
కోట్లాది జనం-నీ దేశంలో!
ప్రశాంతత కోసం అగ్ని పరీక్షల కోసం
ఉపవాసాలు నువ్వు పాటిస్తే
బుసలు కొట్టే అమితమైన ఆకలి ఇప్పుడు
నేల నాలుగు చెరుగులా
స్వయం కృషినీ పరార్థమతినీ
నువ్వు ప్రబోధిస్తే
మాకర్థమైంది కొట్టి తినే గతి
నువ్వు చెప్పినవేవీ ఒంటబట్టని
అంటరానివాళ్ళం

అంటుకుంటే మాడ్చి మసిచేసే ఆటంబాంబులం
అనురక్తి లేదు అణుశక్తి మాది
నిర్మాణక్రమం కాదు
విధ్వంస పరాక్రమం మాది
అర్ధనిమీలత నేత్రాల్లో
విశ్వమానవ ప్రేమను పొదుగుకున్న
అహింసా శాంతమూర్తీ!
అనుక్షణం అంతరవలోకనమే లక్ష్యమైన
సత్యాగ్రహస్ఫూర్తీ!
బోసి నవ్వులో దివ్యత్వం వెలిగించే
దిగంత విశ్రాంత కీర్తీ!
మృతిని సైతం రామామృతమయం చేసే
“రఘుపతి రాఘవ రాజారాం!” గాన ప్రవర్షా చక్రవర్తీ!
నీవు వేసిన మూలసూత్ర మంత్రాల వల్ల కదా
వందేళ్ళుగా నిత్యనూతన వికాసంతో విలసిల్లుతున్నది
సాటిలేని కాంగ్రెస్ మేటి నేతల అడ్రస్
అంత సులభం కాదు
నెహ్రూ పటేల్ రాజేన్ రాజాజీ వంటి ఉక్కు పిండాలను
ఒక్క త్రాటిపై నడిపించడం
వెనుక ఉన్న దివ్య నేతృత్వశక్తి
వివేకానంద దర్శనం, మహర్షి రవీంద్రనాథ భాషణం
చర్చలకు పిలిపించలేదా నిన్ను?
వణికిపోయిన చర్చిలే!
బాపూ!
సర్వప్రాణి సంక్షేమానికి ఆలవాలం మీమార్గం
తెల్లచీకటి విజృంభించిన

దక్షిణాఫ్రికా దుర్గమారణ్యంలోనూ
వెలుగు రేకలు పూయించిన తేజోదుర్గం
అనంతమైన ఆత్మశక్తికి నిదర్శనం మీరు
సుదర్శనంగా నిలుస్తుంది మీ రూపం
ఎక్కడ పడితే అక్కడ
ఎప్పుడు పడితే అప్పుడు
మీ సుగుణాల్లో ఏ ఒక్కటైనా
అలవరుచుకుంటే ప్రతిఒక్కరూ!
అదే పనిగా వెలికి దూకడం మాని
లో లోపలికి పాకుతుంటే...

(గాంధీజయంతి 02.10.04న భారత మాజీప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు గారి అధ్యక్షతన గాంధీభవన్ ప్రకాశంహాల్, హైదరాబాద్‌లో జరిగిన కవి సమ్మేళనంలో...)

# నిప్పు

కొల్చడమే కాదు పుటం పెడుతుంది
నిగ్గుతేలుస్తుంది
వన్నె తెస్తుంది - తట్టుకోగలిగితే
మనస్సులోనే మొలుస్తుంది జ్వాలగా
పండిందంటే తపస్సే!
ఆ మంటనే
"నీవారశూకవత్తన్వీ" అంటున్నది వేదం
పంచభూతాలకు ప్రతీకగా
మనసులోనే ఉండే నిప్పు
మండించవద్దు గుండెల్ని
పండించాలి ఊపిరులను
మానవతాతోరణాలుగా.

# వైకుంఠపాళీ

నిరంతరం పరుగే మనిషికి
ఊపిరిబిగబట్టి
నిచ్చెన మీదే చూపు
కాలిని చుట్టేసి
కాలనాగు కసిగా కరుస్తున్నా,
ఎప్పుడు ఏ పందెం ఎగదన్నుతుందో తెలియదు
దిగజారుస్తుందో తెలియదు
గుండెపోటుతో పోటీ ప్రతి ఆటా
ఆత్రం ఎక్కువ
ఆడేవాళ్ళకన్నా చూసేవాళ్లకి
అసలు కారణం అదేనేమో!
అంతులేని ఆరాటానికి,
ప్రతిపోరాటమూ ఆటే ఐతే
వెన్నుపూసే వేదిక
మొలతాడే పణం.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1930**

* * *

**Read other books of Prof. R. Vasunandan @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kavishiromani+Acharya+Ravikanti+Vasunandan&id=722**